


# మన ప్రజావాణి

సమగ్ర తెలుగు దిన పత్రిక




సంపుటి : 01 సంచిక : 168 15-06-2025 పేజీలు : 8 వెల రూ.3/

Circulated at : Hyderabad Rangareddy Nalgonda MahaboobNagar Medak Khammam Karimnagar Warangal Nizamabad Adilabad



సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా గద్దర్ సినీ అవార్డుల ప్రదానోత్సవం: బాలకృష్ణకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు, అల్లు అర్జున్‌కు ఉత్తమ నటుడు, నివేదా థామస్‌కు ఉత్తమ నటి అవార్డు

# హాలీవుడ్ అంతా ఇక్కడే ఉండాలి

## 'తెలంగాణ-2047' మా విజన్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గద్దర్ తెలంగాణ అవార్డుల ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా శనివారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజు, టీఎఫ్‌డీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ డా.హరీష్ జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకను ఆరంభించారు. 2లో



## బనకచర్ల ప్రాజెక్టుపై ముదురుతున్న వివాదం.. కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ

తెలుగు రాష్ట్రాల మధ్య గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్ అంశం రాజకీయంగా హీట్ పుట్టిస్తోంది. ఈ ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిపై తెలంగాణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 2లో



## కాళేశ్వరం ప్రాజెక్ట్ ను రద్దు చేయాల్సిందే :ఎమ్మెల్యే కూనంనేని

హనుమకొండ, : కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని, ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కలలు కంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. 2లో




# బనకచర్ల.. ముమ్మాటికీ అక్రమమే

కృష్ణా జలాల్లో జల దోపిడి జరిగినట్లుగా గోదావరి జలాలను బనకచర్ల ద్వారా ఏపీ దోపిడీ చేస్తుందని.. సీఎం రేవంత్, ఉత్తం కుమార్‌రెడ్డి మౌనంగా ఉంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. 2లో

## దాడులు కొనసాగితే టెహరాన్‌ను తగలబెడతాం

- ఇజ్రాయిల్ హెచ్చరిక
- ఇరాన్‌లో 20మంది చిన్నారులతో సహా 78మంది, ఇజ్రాయిల్‌లో నలుగురు మృతి
- ఆత్మాహుతి డ్రోన్లతో 150 లక్ష్యాలపై దాడులు చేశామన్న ఇరాన్ 2లో



## మొర ఆలకించని మోడీ..

హైదరాబాద్
సింగరేణికి కోల్ బ్లాకులు కేటాయించేందుకు రూ.1.63 లక్షల కోట్లు కావాలంటూ సీఎం రేవంత్ గతేడాది డిసెంబరులో కేంద్రాన్ని కోరారు. ఇదే అంశంపై ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు మరికొందరు అమాత్యులతో భేటీ అయ్యారు. మూసీ ప్రక్షాళనకు సంబంధించి 'మూసీ సుందరీకరణ ప్రాజెక్టు' కోసం రూ.10 వేల కోట్ల మేర సాయం చేయాలంటూ ప్రధానికి ఆయన విజ్ఞప్తి చేశారు. జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ఈ సాయం చేయాలంటూ ఆయన కోరారు. గతేడాది రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు సంభవించి, పంటలకు అపార నష్టం వాటిల్లిన నేపథ్యంలో%ౌ% రైతులను ఆదుకునేందుకు వీలుగా రూ.11,713 కోట్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ కోసం రూ.17,212 కోట్లతో డీపీఆర్‌ను రూపొందించామని సీఎం%ౌ% ప్రధాని మోడీకి తెలిపారు. దాన్ని త్వరితగతిన ఆమోదించటంతోపాటు వీలైనన్ని ఎక్కువ నిధులివ్వాలంటూ విజ్ఞప్తి చేశారు. ఇవేగాకుండా పౌర సరఫరాలశాఖకు సంబంధించిన పెండింగ్ నిధులను కూడా (ఏపీతో ముడిపడి ఉన్న అంశం) వెంటనే విడుదల చేయాలంటూ ముఖ్యమంత్రి కోరారు. వీటిపై ఇప్పటి వరకూ కేంద్రం స్పందించకపోవటం గమనార్హం. వీటితోపాటు అనేక పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పరిపాలనా పరమైన అనుమతులు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, జూపల్లి, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులు ప్రధాని మోడీని, సంబంధిత శాఖల మంత్రులను కలిశారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు అనుమతులు, హైదరాబాద్‌లో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ, క్రీడా సంస్థల అప్‌గ్రేడేషన్‌కు అనుమతులు, తెలంగాణ-ఏపీ మధ్య ఐకానిక్ బ్రిడ్జ్ (సోమశిల- సంగమేశ్వర మధ్య) నిర్మాణ పనులకు అనుమతి, రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి సాయం, రాష్ట్రానికి కేటాయించిన ఐపీఎస్ అధికారుల సంఖ్య పెంపు, పునర్ విభజన సమస్యలకు పరిష్కారం, గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి అటవీ, పర్యావరణ అనుమతులు తదితరాంశాలు వీటిలో కీలకంగా ఉన్నాయి. ఇవన్నీ గత 18 నెలలుగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలే. వీటిపై ఇప్పటికీ కాలయాపన కొనసాగుతోంది తప్ప అడుగు ముం దుకు పడటం లేదని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వాపోతున్నాయి. బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఇబ్బడిముబ్బడిగా నిధులు, అనుమతులిస్తున్న మోడీ సర్కార్%ౌ% ఇతర రాష్ట్రాలపై తీవ్రమైన వివక్ష కొనసాగిస్తోంది. అందులో భాగంగానే తెలం గాణకు నిధులు, సాయాలు, గ్రాంట్లు, అనుమతుల విషయంలో తాత్సారం చేస్తోంది. ఇప్పటిదాకా వినతులు, విజ్ఞప్తులతో సరిపుచ్చిన రాష్ట్ర ప్రభుత్వం%ౌ% ఇక నుంచి కేంద్రంతో కొట్లాడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ ను రద్దు చేయాల్సిందే :ఎమ్మెల్యే కూనంనేని

హనుమకొండ, ఆంధ్రప్రభ : కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తోందని, ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కలలు కంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతోందని, పోలీసుల కాల్పుల్లో చనిపోయిన నంబాల కేశవరావు మృతదేహాన్ని ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే చట్టప్రకారం కేసులు పెట్టాలని, 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని చెప్పడం ఒక ఫ్యూడల్, గూండా, ఫాసిస్ట్ పాలనకు నిదర్శనం అని అన్నారు. మావోయిస్టులు లొంగిపోతామన్నా, చర్చలకు సిద్ధం అని ప్రకటించినా హతమార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, కానీ ఒక్క నంబాల కేశవరావును చంపితే దేశంలో కోట్లాది మంది స్పందించారని, అదీ కమ్యూనిస్టులకు ఉన్న మానవతావాదానికి నిదర్శనం అని అన్నారు.

తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలి

కూనంనేని మాట్లాడుతూ 140 మీటర్ల ఎత్తులో తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలని డిమాండ్ చేశారు. అక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే అన్ని జిల్లాలకు సాగునీరు అందేదని చెప్పారు. కాళేశ్వరం నిర్మించాక ఒక చుక్కనీరు అదనంగా ఇవ్వలేదని, నేడు పంటలకు వచ్చేవి ఎల్లంపల్లి నీళ్లేనని తెలిపారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని, ప్రజలపై భారం మోపే కాళేశ్వరం ప్రాజెక్టును రద్దు చేయాలని అన్నారు. దాని నిర్వహణ కోసం ఏటా వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఇకపై కాళేశ్వరం కోసం ఖర్చు చేయొద్దు అని సూచించారు. కేసీఆర్ అంటే కాళేశ్వరం%ౌ% కాళేశ్వరం అంటే కేసీఆర్ అన్నోళ్లు నేడు నోరు మూసుకున్నారని, తన మెదడును కరిగించి డిజైన్ చేశానని, కాళేశ్వరం కు అన్నీ తానే అన్న కేసీఆర్ ఇప్పుడు తనకు సంబంధం లేదంటున్నారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ బాధ్యత ఇంజనీర్ లదే అని నేడు తప్పించుకుంటున్నారని, ఇది అన్యాయమని అన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును మహారాష్ట్ర అనుమతి ఇవ్వలేదని, అందుకే కాళేశ్వరం కు మార్చామని హరీశ్ రావు అంటున్నారని, అలా అని జనాలను ముంచే ప్రాజెక్టు కడతారా అని ప్రశ్నించారు.

పేదలు లేని దేశంగా చూపాలని కుట్ర

భారతదేశం ఆర్థికంగా జపాన్ ను దాటి నాల్గవ స్థానం ఆక్రమించిందని కేంద్ర సర్కార్ అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతుందని, కృత్రిమంగా పేదలు లేని దేశంగా చూపాలని ప్రయత్నిస్తున్నదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. ఆర్థికంగా దేశం అభివృద్ధి చెందితే అసమానతలు ఎందుకు పోలేదని, ప్రజలు పేదరికంలో ఎందుకు మగ్గుతున్నారని ప్రశ్నించారు. ప్రతిరోజు రూ.280ల నుండి రూ.320లు సంపాదిస్తే పేదలు ధనవంతులుగా ఎలా మారుతారని ప్రశ్నించారు. నెలకు రూ.8వేలకు కుటుంబాన్ని ఎలా పోషించుకుంటారన్నారు. నెలకు 20వేల రూపాయల ఆదాయం ఉన్నా పేదవారుగానే పరిగణించాలని అన్నారు. బతుకుదెరువు లేకుండా అర్థాకలితో ప్రజలు జీవనం సాగిస్తున్నారని, ప్రపంచ దేశాలో ఆకలితో అలమటిస్తున్నవారిలో దేశం 101 స్థానంలో నిలిచిందని, ప్రజ లకు విద్య, వైద్యం కల్పించటంలో, కొనుగోలు శక్తిలో 124 స్థానంలో నిలిచినట్లు సూచికలు తెలుపుతున్నాయన్నారు. కేంద్రం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, వాస్తవాలను మరుగునపడేసేందుకు తప్పుడు ప్రచారం చేస్తుందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టుపై ముదురుతున్న వివాదం.. కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ

తెలుగు రాష్ట్రాల మధ్య గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్ అంశం రాజకీయంగా హీట్ పుట్టిస్తోంది. ఈ ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిపై తెలంగాణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించేది లేదని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే తేల్చి చెప్పారు. సముద్రంలోకి వృథాగా పోయే జలాలనే వినియోగిస్తామని ఏపీ నేతలు పేర్కొనడం విస్మయం కలిగిస్తోందన్నారు. తెలంగాణ ప్రయోజనాలను హరించేలా ఈ ప్రాజెక్టు రూపొందించబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఇప్పుడు తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశాఖకు లేఖ రాసారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్ %+ఔఋ% (గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యూనల్), పునర్విభజన చట్టం (%ూా=ూ% 2014)కు విరుద్ధమని అభిప్రాయం వ్యక్తం చేశారు. %ూఖీ=%ను కేంద్రం ఇంకా ఆమోదించక ముందే %ణమ్ఖఅశ్రీవస ్రాతీశీయవష్ =వజూశీతీ (ఞూ=%) కోసం ఏపీ దరఖాస్తు చేయడం అనైతికమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే %ూఖీ=%ను తిరస్కరించాలని, %ఞూ=% సమర్పణను ఆపేయాలని కోరారు. టెండర్లు పిలవకుండా ఏపీని నియంత్రించాలని సూచించారు. %ూాశ్రీంశీ =ఋఎ% "తెలంగాణలో పుట్టిన వారికి భారీ శుభవార్త.. రూ. 20 లక్షలు.. అర్హులు వీళ్లే..!" అలానే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన ఆరోపణలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తోసిపుచ్చారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. జనవరి 22న కేంద్ర జలశక్తి, ఆర్థికశాఖ మంత్రులకు లేఖ రాశానన్నారు. బనకచర్ల ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ మౌనం వహించలేదని.. చట్టపరంగా ముందుకెళ్తున్నామని వివరించారు. నదీ జలాల హక్కులపై తెలంగాణకు నష్టం చేసింది బీఆర్‌ఎస్సే అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణానది వాటాను కేవలం 299 టీఎంసీలకే పరిమితం చేశారని.. బీఆర్‌ఎస్ హయాంలోనే ముచ్చుమర్రి, మాల్యాల నుంచి నీటిని తరలించారని గుర్తు చేశారు. జగన్, కేసీఆర్ మధ్య అవగాహనతోనే తెలంగాణ నీటిని ఏపీకి దోచిపెట్టారని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో గతంలో కృష్ణా, గోదావరి నదులపై వున్న వివాదాల కంటే, ఇప్పుడు బనకచర్ల మరో కీలక మలుపుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ నెలకొంది.

### బనకచర్ల పేరుతో ఏపీ దోపిడీ.. కేసులు పెట్టడంలో కాంగ్రెస్ బిజీ : హరీశ్‌రావు

కృష్ణా జలాల్లో జల దోపిడి జరిగినట్లుగా గోదావరి జలాలను బనకచర్ల ద్వారా ఏపీ దోపిడీ చేస్తుందని.. సీఎం రేవంత్, ఉత్తం కుమార్‌రెడ్డి మౌనంగా ఉంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కేటీఆర్‌పై, బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టడంలో బిజీగా ఉన్నారని.. ప్రతిపక్షాల మీద ఇరిటేషన్ తప్ప.. ఇరిగేషన్‌పై దృష్టి లేదని.. రాష్ట్ర ప్రయోజనాలను పదవుల కోసం తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ చేస్తున్న జల దోపిడి- కాంగ్రెస్ మౌనం' అన్న అంశంపై హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీ అక్రమ ప్రాజెక్టు కడుతుంటే.. సీఎం, మంత్రులు మౌనం వెనుక ఉన్న కారణం ఏంటని ప్రశ్నించారు.

గోదావరి బనకచర్లకు టెండర్లు పిలుస్తుంటే ఎందుకు నోరు మెదపడం లేదని.. కృష్ణా నీళ్ల తాత్కాలిక ఒప్పందానికి మించి ఏపీ తీసుకుపోతుంటే ఎందుకు మాట్లాడరని నిలదీశారు. గోదావరి నదిలో తెలంగాణకు ద్రోహం తలపెడితే ఎందుకు స్పందించరని.. నిధులు, నదులు రెండు ఆంధ్రాకేనని.. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా నిధుల్లో, నదుల్లో అన్యాయం జరిగినా మాట్లాడడం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి నోరు మెదపడం లేదని ధ్వజమెత్తారు. రెండు టీఎంసీ బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్ర మీద చంద్రబాబు పెద్ద పోరాటం చేశారని.. మరి నేడు 200 టీఎంసీ బనకచర్ల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఎంత పోరాటం చేయాలని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎందుకు ఒక్క మాట మాట్లాడటం లేదని.. మీ దోస్తానా కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడతారా రేవంత్? అని నిలదీశారు.

తెలంగాణ కంటే పది రెట్ల నిధులు ఆంధ్రకి ఇచ్చినమని స్వయంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆంధ్రాలో చెప్పాడని.. కేంద్రంలో పరపతితో చంద్రబాబుపై నుంచి కాకుండా పోలవరం నుంచి నీళ్లు మళ్లించి.. కేంద్రం నుంచి నదుల అనుసంధానం పేరుతో నిధులు తెచ్చుకున్నదని ఆరోపించారు. అయినా రేవంత్ రెడ్డికి, మంత్రులకు కదలిక లేదని.. ఇప్పటికైనా కళ్లు తెరవాలని.. నష్టం పూర్తిగా జరగకముందే గోదావరి బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఏ రకమైన పోరాటంలోనైనా బీఆర్ఎస్ కలిసి వస్తుందని.. అసెంబ్లీలో తీర్మానం చేద్దామంటే సహకరిస్తామన్నారు. మీరు ముందుకు రాకపోతే బీఆర్ఎస్ పార్టీ ప్రజా పోరాటానికి, న్యాయపోరాటానికి శ్రీకారం చుడుతుందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టొద్దని.. రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలు బంద్ ఆపాలని, చరిత్ర హీనుడిగా మిగిలిపోవద్దని హితవు పలికారు. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు మౌనం వీడాలని.. చంద్రబాబు జల దోపిడిని అడ్డుకోవాలని సూచించారు.

## మావోయిస్టులకు ఎదురుదెబ్బ.. మధ్యప్రదేశ్ ఎన్‌కౌంటర్‌లో నలుగురు హతం..!

మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో శనివారం ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో నలుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో ముగ్గురు మహిళా మావోలు ఉన్నారు. నక్సల్ ప్రభావిత బిత్లి పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రాంతంలోని పచామా దాదర్ దట్టమైన అడవిలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్నది. పోలీసులు, హాక్ ఫోర్స్ సంయుక్త బృందం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఎన్‌కౌంటర్ జరిగింది. నక్సల్స్ నుంచి పెద్దమొత్తంలో మందుగుండును స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరకు.. పచామా దాదర్ దట్టమైన అడవుల్లో మావోల కదలికలపై పోలీసులకు పక్కా సమాచారం అందింది. దాంతో భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలో మావోయిస్టులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతా బలగాలు సైతం తిరిగి కాల్పులు జరుపడంతో నలుగురు మావోలు మరణించారు.

మావోయిస్టుల నుంచి గ్రెనేడ్ లాంచర్, ఎస్ఎల్ఆర్, నాలుగు రైఫిల్స్, ఇతర ఆయుధాలు, సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన వారంతా జీఆర్‌బీ (గోందియా-రాజ్‌నంద్‌గావ్-బాలాఘాట్)కు చెందిన వారని ఎస్పీ ఆదిత్య మిశ్రా తెలిపారు. ఎన్‌కౌంటర్ తర్వాత సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇంకా అటవీ ప్రాంతంలో మావోలు ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఇటీవల బాలాఘాట్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆదిత్య మిశ్రా.. మిషన్-2026లో భాగంగా మావోల నిర్మూలనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది ఫిబ్రవరిలో కన్హాలోని సూప్‌ఖర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మహిళా నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఆశా, షీలా, రంజిత, లఖే? మరావి ఉన్నారు. నలుగురిపై రూ.62లక్షల రివార్డు ఉంది. 2లో

## వైభవంగా తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గద్దర్ తెలంగాణ అవార్డుల ప్రదానోత్సవం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా శనివారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభమైంది.

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్, నిర్మాత దిల్‌రాజు, టీఎఫ్‌డీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ డా.హరీష్ జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకను ఆరంభించారు. అనంతరం ఈ అవార్డుల వేడుకకు సంబంధించిన సావనీర్‌ను లాంచ్ చేశారు.

అలాగే సీనియర్ జర్నలిస్ట్, రచయిత పొన్నం రవిచంద్ర, రమావత్ నాగుల నాయక్ (గద్దర్ ఫిల్మ్ అవార్డ్ రూపకర్త), 'చదువ ్నకోవాలి' చిత్ర నిర్మాత వెంకటేశ్వరరావును శాలువా, సిల్వర్ అవార్డుతో ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సత్కరించారు. అలాగే విజేతలకు రూ.5లక్షల రూపాయల నగదు బహుమతిని కూడా అందజేశారు. 14 సంవత్సరాలకు సంబంధించిన ఉత్తమ సినిమాలను, నటీనటులను, సాంకేతిక నిపుణులను ఎంపిక చేసిన జ్యూరీ కమిటీ చైర్మన్ మురళీమోహన్‌తోపాటు జ్యూరీ సభ్యులకు గోల్డెన్ అవార్డులను బహూకరించారు.

అలాగే 2014 సంవత్సరానికి సంబంధించిన అవార్డుల కమిటీ చైర్మన్ జయసుధతోపాటు జ్యూరీ సభ్యులకు కూడా గోల్డెన్ అవార్డులను ప్రదానం చేశారు.

గద్దర్ అవార్డులను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ నేపథ్యంలో గద్దర్ ఫౌండేషన్ చైర్మన్ సూర్యకిరణ్ గద్దర్‌కు రూ.3 కోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు.

'పుష్ప2' చిత్రానికిగాను ఉత్తమ నటుడు అవార్డుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్న అల్లుఅర్జున్ మాట్లాడుతూ, 'పుష్ప2ః అందుకున్న తొలి అవార్డు ఇది. మా దర్శకుడు సుకుమార్ వల్లే ఇది సాధ్యమైంది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును నా అభిమానులకు అంకితం చేస్తున్నాను' అని తెలిపారు. ఎన్టీఆర్ జాతీయ అవార్డును అందుకున్న నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, 'గద్దర్‌ని గౌరవించి ఇలాంటి అవార్డులను ఇవ్వడం అభినందనీయం. నాన్న ఎన్టీఆర్ పేరు మీద నాకు అవార్డును లభించడం ఆనందంగా ఉంది. ఆ తండ్రికి కొడుకుగా ఇది నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను' అని అన్నారు.

పరిశ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవించి, అవసర మైన అన్ని వసతులను ఏర్పాటు చేసింది. అలాగే ప్రతిభను ప్రోత్సహించింది. 60 ఏళ్ళ క్రితం నంది అవార్డులను ఇచ్చింది కూడా మా ప్రభుత్వమే. గతంలో భారతీయ సినీ పరిశ్రమ అంటే బాలీవుడ్ అనుకునేవారు. కానీ ఇప్పుడు తెలుగు సినిమా పరిశ్రమ, హైదరాబాద్ వేదిక అని చెప్పుకుంటున్నారు. పాలనా పరంగా రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా కనిపిస్తుంది. కానీ పరిశ్రమను, మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. బాలీవుడ్, హాలీవుడ్ అని కాదు.. చిత్ర పరిశ్రమకి హైదరాబాద్ అడ్డాగా, అంతర్జాతీయంగా చెప్పుకునేలా ఉండాలి. అలా ఉండేలా పరిశ్రమ కృషి చేయాలి. దీనికి అవసరమైన అన్నీ మేం సమకూరుస్తాం. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌కి తగ్గట్టు తెలుగు చిత్ర పరిశ్రమ కూడా సాఫ్ట్‌వేర్, ఫార్మా కంపెనీల మాదిరిగా గొప్ప పరిశ్రమగా నిలబెట్టాలనేది మా లక్ష్యం. అలాగే 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. అందులో ఒక డాక్యుమెంట్ సినిమా పరిశ్రమకి సంబంధించి కూడా ఉంది. తెలుగు పరిశ్రమను అభివృద్ధి పథంలోకి తీసుకెద్దాం. %-% ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదామని కోటగిరి ఎస్సై సునీల్ అన్నారు.






**బాన్సువాడ ఆర్ సి (మన ప్రజావాణి )జూన్ 14**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణం నుంచి రుద్రూర్ వైపు వెళ్లే ప్రధాన రహదారి గుండా భారీగా ర్యాలీ నిర్వహించి డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పిలుపునిస్తూ, ఈ డ్రగ్స్ మహమ్మరి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి యువత డ్రగ్స్ క్లోరోఫామ్ గంజాయి వంటి ఇతర హానికర పదార్థాల మహమ్మారి బారిన పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారని, వీటిని సేవించడం వల్ల నాడీ వ్యవస్థ చెడిపోయి ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా మరణానికి దగ్గర అవడం జరుగుతుందని అంతేకాకుండా వీటి మత్తులో కొట్లాటలు అదేవిధంగా హత్యలు కూడా చేయడం జరుగుతుందని , కాబట్టి విద్యార్థులు యువత ప్రజలు వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని వీటికి దూరం ఉండాలని ఎక్కడైనా వీటి విక్రయాలు జరుగుతుంటే, సరపర జరుగుతుంటే తమకు సరఫ సమాచారం ఇస్తే చర్యలు తీసుకోవడంలో తాము ముందు ఉంటామని అన్నారు. ప్రతి ఒక్కరు వీటికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడమే కాకుండా సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎస్ఐ సునీల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, పోలీసు సిబ్బంది ప్రజలు ఉన్నారు.

## పోలీసు శాఖ కు కృతజ్ఞతలు తెలిపిన - తలిదండ్రులు



**నల్గొండ జిల్లా ప్రతినిధి, జూన్ 14 (మన ప్రజావాణి):**

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గత మూడు రోజుల క్రితం కిడ్నాప్ కు గురైన 20 నెలల బాలుడి సంఘటనలో తక్షణమే స్పందించి కాపాడి తల్లితండ్రులకు అప్పగించినందుకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ని కలిసి పోలీసు శాఖకు కృతజ్ఞతలు బాలుడి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తెలిపారు.

## బొడ్డపాడులో యోగాంధ్ర మహోత్సవ కార్యక్రమం ..



**పలాస , ప్రజావాణి ప్రతినిధి:**

పలాస మండలము బొడ్డపడులోని సచివాలయ సిబ్బంది ఆధ్వర్యములో యోగాంధ్ర కార్యక్రమం జరిగింది.స్థానిక ఎమ్మెల్యే గౌతు సిరీస్ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి చీడిపల్లి శంకర్ దాస్, మండల.తెలుగుదేశం నాయకులు కిక్కర డిల్లీరావు ,స్తానిక సర్పంచ్ మదన్ , ఎన్డీయే కూటమి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# హైవేల పై హోటల్స్ రూల్స్ పాటించాలి - ఎస్పీ






**-జిల్లాలో హైవేల పై హోటల్స్ దాబాలు, రెస్టారెంట్ల పోలీసు నిబంధనలు పాటించాలి**

**నల్గొండ జిల్లా ప్రతినిధి, జూన్ 14 (మన ప్రజావాణి):**

జిల్లాలో హైవేల పైన ఉన్నటువంటి హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులు పోలీసు వారి సూచనలు, నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. నేర నియంత్రణకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. హైవే పై హోటల్స్, దాబాలు వద్ద ప్రమాదాలు జరగకుండా తగు నివారణ చర్యలు తీసుకోవాలి. దాబాలు, హోటల్స్ వద్ద అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు. జిల్లాలో హైవేల పైన ఉన్నటువంటి హోటల్స్, దాబాలు, రెస్టారెంట్లలో అసాంఘిక కార్యక్రమాలు, ప్రమాదాల నివారణ, నేర నియంత్రణకు పోలీసు వారి సూచనలు, నిబంధనలు పాటించాలని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో హైవే పైన ఉన్న హోటల్స్, దాబాలు, రెస్టారెంట్ల నిర్వహకుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో హైవే పైన ఉన్నటువంటి అన్ని దాబాలు, హోటల్స్‌లో వారికి ఎదురయ్యే సమస్యల గురించి అడిగి తెలుసుకొని మాట్లాడుతూ ప్రతి హోటల్, దాబాలో కచ్చితంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఏదైనా దొంగతనాలు, నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే హోటల్స్, దాబాలు వద్ద వాహనదారులు ఆగే సమయంలో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు హైవే పైన వాహనాలు నిలపకుండా, హోటల్స్ వద్ద సరైన పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని, రాంగ్ రూట్ ప్రయాణ నియంత్రణకు సంబంధిత హోటల్స్ వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోని, వాహనదారులకు తగు సూచనలు తెలియజేయాలని సూచించారు. దాబాలు వద్దకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి పోయే వాహనదారుల వివరాలు తీసుకుని సంబంధిత పోలీస్ స్టేషన్ ప్రతి రోజు తెలియజేయాలని అన్నారు. దాబాలు, హోటల్స్‌లో మద్యం, గంజా విక్రయించడం, సేవించడం వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని అన్నారు. ప్రతి హోటల్, దాబాలో మద్యం సేవించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా ఇతర ప్రాంతాల నుంచి మద్యం గంజా ఇతర మత్తు పదార్దాలు తీసుకొని వచ్చి సేవిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ కి గాని డయల్ 100 కి సమాచారం అందిస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, యస్బి సీఐ రాము, యస్.ఐ సైదులు, హోటల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# పలాస డివిజన్ లో
# పెరుగుతున్న ప్రైవేట్ విద్యా దోపిడీ!

**అడ్డగోలుగా ఫీజులు వసూళ్లు**

**పుస్తకాలు ,బట్టలకు వేలల్లో వసూళ్లు ..**

**పట్టించుకోని విద్యా శాఖ అధికారులు.**

**పలాస, ప్రజావాణి ప్రతినిధి:**


ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైంది. ఏటా ఫీజులు పెంచుతూ భారీగా వసూలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకునే వారు లేరు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేదు.

పలాస డివిజన్లో ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలుగా ఫీజుల వసూళ్లు అధిక మయ్యాయి.పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు. ..ఫీజుల భారం మోయలేక ఉక్కిరి బిక్కిరవుతున్న తల్లిదండ్రులు

ఎక్కడా అమలుకు నోచుకోని విద్యాహక్కు చట్టం..పట్టించుకోని జిల్లా విద్యాశాఖ అధికారులుజిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైంది. ఏటా ఫీజులు పెంచుతూ భారీగా వసూలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకునే వారు లేరు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేదు. నామమత్రంగా తనిఖీ చేస్తూ వదిలేస్తున్నారు. గుర్తింపు లేని పాఠశాలలపైనా చర్యలు చేపట్టడం లేదు. కొన్ని పాఠశాలలకు నోటిసులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. పలాస డివిజన్ వ్యాప్తంగా వందలు ప్రైవేట్ పాఠశాలలు.. ఉన్నాయి. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలల్లో వేల సంఖ్యలో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.








కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీకి అధికారులు ముందు అడ్డుకట్ట వేయాలని విద్యాసంఘాలు కోరుతున్నాయి. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారం చేస్తూ జేబులు నింపుకుంటున్నారని సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తూ ఫీజు నియంత్రణ చట్టాన్ని తుంగలో తొక్కేశారు. ఈ విద్యాసంస్థల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని అలాగే మౌలిక సదుపాయాలు అమలులో లేవని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు అక్రమ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న తప్పుడు పద్ధతిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలతో పాటు తల్లిదండ్రులు కూడా కోరుతున్నారు.

## రక్తదాతలకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సన్మానం



మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి జూన్ 14

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా అత్యధిక సార్లు రక్త దానం చేసిన రక్త దాతలను సత్కారం చేసి అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రక్త దానం యొక్క ప్రాముఖ్యత ను వివరించి రక్త దాతలుగా ఉన్న శ్రీనివాస్ రిపోర్టర్, రచ్చ శివకాంత్, ముత్యాల సందీప్, పిండుకుల్ వార్ శివకుమార్, బాలరాజ్ లను మరియు రక్త దాతగా ఉంటూ తన తండ్రి మరణాంతరం తండ్రి గంగారం పార్థివ దేహాన్ని ప్రభుత్వ వైద్య కళాశాలకు దానం చేసిన చిల్లెల సాయిలు మరియు వైద్య సిబ్బంది విజయను కూడా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ బిచ్కుంద చైర్మన్ కోలా వార్ కుమార్ సేట్, వైస్ చైర్మన్ రచ్చ శివకాంత్, రెడ్ క్రాస్ సభ్యులు హనుమ గౌడ్, డా నర్సింలు, సంతోష్, హుండె బస్వరాజ్, ఆసుపత్రి సిబ్బంది పూజ, పవన్ కుమార్, లక్ష్మి, శివ, అశోక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వాదంతో కోలుకున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట



మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి జూన్ 14

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మీకు సేవ చేయడమే నా భాగ్యం, నా బాధ్యత.. ఈరోజు నేను ఈ సందేశాన్ని నా సంపూర్ణ మనసుతో, కృతజ్ఞతతో వినయంతో రాస్తున్నాను అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు అన్నారు. మే 30వ తేదీ మధ్య రాత్రి, నేను అనుకోని ఆరోగ్య సమస్యను ఎదుర్కొన్నాను. తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్ కారణంగా నన్ను నా కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించి, కొన్ని రోజుల పాటు ఐసీయూలో ఉంచి చికిత్స అందాల్సి వచ్చింది. జూన్ 6వ తేదీ వరకు నేను ఆస్పత్రిలో ఉన్నాను. ఆ రోజులు నాకూ, నా కుటుంబానికి ఎంతో కష్టంగా గడిచాయి. ఆరోగ్యాన్ని తిరిగి పొందటం అసాధ్యమైపోతుందేమో అని కొన్నిసార్లు అనిపించింది కూడా. అయితే, మీరు అందించిన మద్దతు, ప్రార్థనలు, ప్రేమతో నేను తిరిగి పూర్తి ఆరోగ్యవంతుడిని అయ్యాను. మీరు చూపిన ఆదరణ..పంపిన సందేశాలు, నా ఆరోగ్యాన్ని గురించి మీరు చేసిన ప్రయత్నాలు, ప్రార్థనలు నాకు ఎంతగానో బలాన్ని, ధైర్యాన్ని ఇచ్చాయి. మీ అందరి సానుభూతి, ప్రేమ, నా హృదయంలో ఎప్పటికీ నిలిచిపోతాయి. నా ఆరోగ్యం గురించి విచారిస్తూ నన్ను చూసేందుకు వచ్చినవారికి, సందేశాలు పంపినవారికి నాకు మానసికంగా ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికి నేను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు అందించిన శు భాసీస్సుల వల్లే నేను బలంగా తిరిగి నిలబడగలిగాను. మన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే నా సంకల్పం ఇప్పటికీ అంతే స్థిరంగా ఉంది. జుక్కల్ అభివృద్ధి విషయంలో, గతంలో మనం ఎంతో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొన్నాం. నా పూర్తి శక్తి సామర్థ్యాలు వెచ్చించి మన నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు ముందుకు సాగుతున్నాను. మీ ఆదరాభిమానాలు ఉంటే భవిష్యత్తులో ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనగలననే ప్రగాఢ నమ్మకం నాకు ఉంది. మరొక్కసారి, మీ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ ప్రతినిధిగా ఉండటం నా యొక్క అదృష్టంగా భావిస్తున్నాను. గౌరవంతో, కృతజ్ఞతతో, మీ లక్ష్మీ కాంతారావు తోట %-% ఎమ్మెల్యే, జుక్కల్ నియోజకవర్గం.

## తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి జూన్ 14




కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం తాగునీటి ఇబ్బందులు తీర్చాలని మహిళలు రోడ్డెక్కారు. మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో వారం రోజులుగా బుడగ జంగాల కాలనీలో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో నిరసన వ్యక్తం చేస్తూ శనివారం మహిళలు బోధన్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఖాళీ బిందెలతో బైఠాయించారు. దీంతో ఇరువైపులా పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న ఎస్సై శివకుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని మహిళలను సముదాయించారు. పంచాయతీ అధికారులతో మాట్లాడి తాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించి రాస్తారోకో విరమించారు.

# హైతాబాద్ లో మొదలైన అక్రమ కట్టడాల కూల్చివేతలు

### - ప్రభుత్వ ఆస్తులను ఆక్రమిస్తే సహించేది లేదు: షాబాద్ ఎమ్మార్వో

షాబాద్ జూన్ 14 (మన ప్రజావాణి )

షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో ప్రభుత్వ భూములలో నిర్మించిన అక్రమ కట్టడాలు షాబాద్ ఎం ఆర్ ఓ సమక్షంలో కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సర్వే నంబర్ 8 లో గల 42 ఎకరాలలో గత కొంత కాలంగా గ్రామస్తులు ప్రభుత్వ భూములలో ఇంటి నిర్మాణాలు, వ్యాపార దుఖాణ సముదాయాలను ఏర్పాటు చేసుకున్నాట్లు తమకు సమాచారం అందిందని జిల్లా కలెక్టర్,ఆర్డిఓ అధికారుల ఆదేశాలతో అక్రమ కట్టడాలు కూల్చివేతలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వ భూములలో ఎటువంటి అక్రమ కట్టడాలు చేపట్టిన తగిన చర్యలు తీసుకుంటామని వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా అక్రమ కట్టడాల సమాచారం మావరకు వచ్చిందంటే వాటిని కూల్చివేస్తామని తెలిపారు.









# హైదరాబాద్ తరహా హైడ్రా చర్యలు మానకొండూర్ లో షురూ

### "ఎమ్మెల్యే ఆన్ వీల్స్" తో అక్రమాలపై సత్వర స్పందన కొత్తపల్లిలో ఆక్రమిత రోడ్డును తొలగించిన అధికారులు

ఇల్లంతకుంట //మన ప్రజావాణి

మానకొండూర్ నియోజకవర్గంలో భూకబ్జాలకు పాల్పడే వారి పాలిట మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సింహస్వప్నంగా మారుతున్నారు. హైదరాబాద్ నగరంలో చేపడుతున్న హైడ్రా చర్యలను మానకొండూర్ లో అమలు చేయడం ప్రారంభమైంది.

"ఎమ్మెల్యే ఆన్ వీల్స్" కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి పొందిన ఫిర్యాదులను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, తాజాగా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో జరిగిన అక్రమ భూకబ్జాలపై దృష్టి సారించారు.

అక్రమణ రోడ్డును పునరుద్ధరించిన అధికారులు

కొత్తపల్లిలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా ప్లాట్ల మధ్య రోడ్డు కోసం ప్రభుత్వ భూమిని మరియు రోడ్డును ఆక్రమించిన ఘటనపై గ్రామస్థులు "ఎమ్మెల్యే ఆన్ వీల్స్" ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో, అధికారులు సర్వే చేపట్టి



తగిన చర్యలు ప్రారంభించారు.

కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నోటీసులు జారీచేసి, అభ్యంతరాల కోసం గడువు నిర్దేశించిన అధికారులు, ఎటువంటి అభ్యంతరాలు లేకపోవడంతో రెవిన్యూ సిబ్బంది, ఎంపీడీవో, ఎంపీవో, సీఐ, ఎస్ఐ సమక్షంలో అక్రమంగా వేసిన రోడ్డును తొలగిస్తూ . ఊరి ప్రయోజనాల కోణంలో పాత నక్సా త్రోవను తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

అధికారుల ముందు తోకముడిచిన దోపిడీదారులు

కార్యాచరణ సమయంలో ఆక్రమణకు పాల్పడిన తాజా మాజీ ప్రజాప్రతినిధి స్వల్పంగా హంగామా చేయగా, అధికారులు చట్టపరమైన చర్యలు తప్పవని గట్టి హెచ్చరికలు జారీ చేయడంతో వెంటనే వెనక్కు తగ్గారు. ఈ చర్యలపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

**అక్రమార్కులకు హైడ్రా తప్పకుండా వర్తిస్తుంది : మ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

"రియల్ ఎస్టేట్ పేరుతో రాజకీయ ముసుగులో భూకబ్జాలు చేసే వారిని ఉపేక్షించబోము" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "ప్లాట్ల పేరుతో ప్రభుత్వ భూములను, పేదల స్థలాలను ఆక్రమించే వారిపై హైదరాబాద్ తరహా హైడ్రా చర్యలు తీసుకుంటాం" అని ఆయన హెచ్చరించారు.

"ఇది ప్రారంభం మాత్రమే, మానకొండూర్ నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా ఇలాంటి అక్రమాలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలి. ఊరి అభివృద్ధిని దెబ్బతీసే చర్యలను ఎవరు చేసినా ఉపేక్షించము. ఇప్పటికే స్వాధీనం చేసుకున్న రోడ్డుపై త్వరలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి, భవిష్యత్తులో ఎవ్వరూ ఇలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా చర్యలు తీసుకుంటాం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నల్గొండ జిల్లా ప్రతినిధి, జూన్ 14 (మన ప్రజావాణి):



ఘట్టుప్పల్ గ్రామంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శనివారం ఒక సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాల అవసరాల కోసం అవసరమైన పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దాత చెరిపల్లి అశ్విన్, చెరిపల్లి శ్రీనివాస్ కుమారుడు, 10వ తరగతి విద్యార్థి, తన స్వంత నిధుల సేకరణతో ఈ మంచి కార్యక్రమం నిర్వహించారు. వీటితో పాటుగా పాఠశాలకు అవసరం కోసం అదనంగా ఒక కంప్యూటర్ ను కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొంతమంది తల్లితండ్రులు, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు హాజరై, విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ లాంటి వస్తువులు అందించడంతో వారు ఉత్సాహంగా స్వీకరించారు. పాఠశాల కమిటీ అధ్యక్షులు ఇడ%శీ% శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని, అందరూ కలిసి ఈవిధంగా ముందుకు రావాలన్నారు." దాత చెరిపల్లి అశ్విన్‌కు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సంస్థాన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా సింగం కృష్ణ



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని విలేకరులు పాల్గొని శ్రీ మార్కండేశ్వర దేవస్థానంలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రెస్ క్లబ్ కు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ రేవనపల్లి బుగ్గ రాములు,నూతన అధ్యక్షులుగా సింగం కృష్ణ,ఉపాధ్యక్షులుగా - గజం శ్రవణ్ కుమార్,చిలువేరు జంగయ్య,చిలుకూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా %-% బోయ అనిల్ కుమార్,కోశాధికారిగా:సోమన బోయిన కృష్ణ కుమార్ యాదవ్,కార్యదర్శులు: రాచకొండ లింగస్వామి,ఉప్పగుల గిరి గౌడ్,సభ్యులుగా చిలువేరు సైదులు దువ్వ నవీన్,చిలుకరాజు లింగస్వామి,చిలువేరు మురళి,ల ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సింగం కృష్ణ పత్రికా ముఖంగా మాట్లాడుతూ జర్నలిస్టులు గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పేద ప్రజల వెంట ఉంటూ సమస్యలను పరిష్కరించే దిశలో ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతున్న జర్నలిస్టులను ఆదరించాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ పాటు పోరాడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# రాజకీయ కక్ష సాధింపుతోనే కేటీఆర్ కు నోటీసులు...

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడితే నోటీసులా....?
- రేవంత్ రెడ్డి చేతుల్లో కీలుబొమ్మలుగా ఉన్న ఏసీబీ.
- కేటీఆర్ కు నోటీసులు ఇవ్వడం పై తీవ్రంగా మండిపడ్డ మెంగని మనోహర్.

ముస్తాబాద్//మన ప్రజావాణి:



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ ఎండగడుతూ ప్రజలను చైతన్య పరుస్తున్న కేటీఆర్ కు రాజకీయ కక్ష సాధింపు కొరకై నోటీసులు ఇచ్చారని ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మేంగని మనోహర్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.... కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెప్పే గద్దెనెక్కిందని, ఇచ్చిన హామీలు నెరవేర్చకనే కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూ ప్రజలను చైతన్య పరుస్తున్నడని రాజకీయ కక్ష సాధింపుతోనే రేవంత్ రెడ్డి చేతుల్లో కీలుబొమ్మలుగా ఉన్న ఏసీబీ అధికారులు కేటీఆర్ కు నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు.ఫార్ములా ఈ-కార్ రేస్ నోటీసులపై స్పందించిన కేటీఆర్ తను లైవ్ డిటెక్టర్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నానని, ఓటుకు నోటు అంశంలో రేవంత్ రెడ్డి కేసు కూడా ఏసీబీ దగ్గర విచారణలో ఉన్నందున లైవ్ డిటెక్టర్ పరీక్షలకు రేవంత్ సిద్ధంగా ఉండాలన్న సవాళును స్వీకరించి రేవంత్ రెడ్డి దమ్ముంటే పరీక్షలకు రావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అసమర్ధన పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అందినకాడికి దండుకొని పక్కకు జరగాలని చూస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ ప్రజలంతా కూడా జాగృతులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు వంగూరు దిలీప్, సీనియర్ నాయకులు ఎండి.జహంగీర్, కేటీఆర్ సేన సోషల్ మీడియా ఇంచార్జ్ నరేంద్ర చారి, కేటీఆర్ సేన ఎల్లారెడ్డిపేట ఇన్చార్జ్ సాకీర్, మండల ప్రధాన కార్యదర్శి మనీష్, సురేష్, శేఖర్ చారి, రాజు, మల్లేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది..



మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి జూన్ 14

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని మద్నూర్ మండల రెడ్ క్రాస్ అధ్యక్షులు ప్రకాష్ తెలిపారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా శనివారం మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల చైర్మన్ ప్రకాష్, వైస్ చైర్మన్ పండరి నాథ్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారానికి లోక్ ఆదాలత్ చక్కని మార్గం.



సూర్యాపేట జిల్లా కోదాడ : జూన్ 14 ( ప్రజావాణి పత్రిక ప్రతినిధి)

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లోక్ అదాలత్ తో కక్షిదారులకు డబ్బు,సమయం ఆదా అవుతాయి అన్నారు.రాజీ మార్గమే రాజ మార్గమని కక్షలు, పట్టింపులకు పోయి కక్షి దారులు నష్ట పోవద్దని సూచించారు. ఈ సందర్భంగా సివిల్, క్రిమినల్ కేసులతోపాటు రాజీ పడదగిన అన్ని కేసులు పరిష్కారం చేసారు. కోదాడలోని అన్ని కోర్టులలో క్రిమినల్ కేసులు 354, సివిల్ కేసులు 5, నేరం ఒప్పుకున్న కేసులు 45, బ్యాంక్ కేసులు 65 ద్వారా 56 లక్షలు రూపాయలు ,జరిమాన ద్వారా 1లక్ష 90వేల రూపాయలు, ఎస్ టి సి కేసులు 764 ద్వారా 25వేల రూపాయలు వసూలు అయినట్లు తెలిపారు. ఇలా వివిధ రకాల కేసులు మొత్తం1233 కేసులు ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కోడూరు వెంకటేశ్వరరావు,యడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, కానుగు మురళి,ఏ పీ పీ సిలివేరు వెంకటేశ్వర్లు, లోక్ అదాలత్ సభ్యులు అర్వపల్లి పవన్ కుమార్, ఆవుల మల్లికార్జున రావు, సామ నవీన్ కుమార్, గంధం కోదండపాణి, న్యాయవాదులు తమ్మినేని హనుమంత రావు, గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య, ఎంవిఎస్ శాస్త్రీ, దావీదు,బెల్లంకొండ గోవర్ధన్, శ్రీదేవి, ఎస్.కె రహీం, హేమలత,మంద వెంకటేశ్వర్లు, రియాజ్, పాషా,నాగుల్ మీరా,వివిధ బ్యాంక్ ల మేనేజర్లు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొట్టకూటి కోసం నిత్య ప్రమాదాలు ..

ఒప్పంద కారులు తో ప్రమాదకర పనులు..
ఒప్పందం పేరిట భారీ మోసము..
పలాస విద్యుత్ అధికారులు నిర్వాహకం ..
పలాస లో సర్కారు విద్యుత్ అధికారులు వింత పద్ధతి..

**పలాస ,ప్రజావాణి ప్రతినిధి**





ప్రభుత్వ ఆదేశాలు పేరుతో పలాస నియోజకవర్గం లోని విద్యుత్ ఉన్నత అధికారులు నిబంధనలు పేరుతో మోసము చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి . విద్యుత్ సరఫరా కు ఆటంకము లేకుండా అంతరాయాలు లేకుండా ఉండేందుకు వీలుగా అదే విద్యుత్ ఉన్నత అధికారులు ఆదేశాలు పేరుతో తరచూ రిపేరులు పేరుతో కొత్త ఆర్థిక మోసాలు జరుగుతున్నట్టు ఆరోపిస్తున్నారు.ఇటీవల తరచూ విద్యుత్ అంత రా యాలు పేరుతో నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని పలాస పరిశ్రమ దారులే ఆరోపిస్తున్నారు... ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోని లైన్లు మార్చే కార్యక్రమానికి ఒప్పంద ఉద్యోగులతో ప్రమాదకరమైన పనులు చేయడంపై పరువులు తప్పుపడుతున్నారు. స్తంభాల పైకి ఎక్కడ నుంచి లైన్లు మార్చే వరకు అన్నిటికీ సంబంధించిన సిబ్బంది విద్యుత్ శాఖలో ఉన్నప్పటికీ.. దానికి విరుద్ధంగా ఇక్కడ జరిగే విద్యుత్ పనులకు సంబంధించి ఒప్పంద కార్మికులతో ప్రమాదకరమైన పనులు చేయడంపై పలువురు తప్పు పడు తున్నారు..

**కాలు జారిపోతే ప్రమాదమే..**

కూటీ కోసం కాంట్రాక్ట్ ఒప్పందపద్ధతి లో పని చేస్తున్న కార్మికులకు చట్టాలు వర్తించకపోవడం పై పలువురు తప్పు పడుతున్నారు.

ఎత్తులో విద్యుత్ ఉన్న స్తంభాలను పైకి ఎక్కి విద్యుత్ వైర్లు మార్చడం ప్రమాదకరంగా ఉన్నప్పటికీ కుటుంబాల కోసం ఆ పని చేయడం చెప్పడం లేదని వారు తెలుపుతున్నారు. పలాస లోని ఉన్నత అధికారులు నెలకి నాలుగు సార్లు విద్యుత్తు అంతరాయం తొలగించేందుకు కాంట్రాక్టు పద్ధతులు పనులు చేసేందుకు ముందుకు రావడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

గతంలో విద్యుత్ అంతరాయుల సంబంధించి చెట్లు వాటి కొమ్మలు తొలగించేందుకు విద్యుత్ అధికారులు కింది స్థాయి సిబ్బంది సహకారంతో ఆ కార్యక్రమాలు జరిగేవి..

గత మూడు నెలలుగా పలాస మున్సిపాలిటీ సంబంధించి విద్యుత్ అంతరాయాలు తొలగించేందుకు తరచూ రోజంతా విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేసి పనులు చేస్తున్న విధానపై పలువురు ఆరోపణలు చేస్తున్నారు.

**విద్యుత్ స్తంభం,ఎక్కి పని చేస్తున్న వారి పరిస్థితి ఏమిటి..**
**కాలు జారి పడిపోతే కుటుంబాన్ని దిక్కెవరు..**
**వారికి ఇన్సూరెన్స్ ఏమైనా ఉందా..**
**లేబర్ చట్టం వర్తించదా..**

పలాస మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా విద్యుత్ లైన్లు మార్చేందుకు అలాగే అంతరాయం తొలగించేందుకు జరుగుతున్న పనులు సంబంధించి ఒప్పంద కార్మికులకు ఏర్పాటు చేసి వారితో ప్రమాదకరమైన పనులు చేయడంపై కార్మిక సంఘాలు తప్పు పడుతున్నారు.. అలాంటి ఒప్పంద కార్మికులు విద్యుత్ స్తంభం కి పొరపాటున జారి పడిపోతే వారి కుటుంబాలకు ఆదుకునే నష్టపరిహారం ఎవరిస్తారు.. అంతేకాకుండా వారికి జీవిత బీమా ఏమైనా ఉందా అనే అంశాలపై కాంట్రాక్ట్ తీసుకున్న విద్యుత్ పలాస అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమగ్ర దర్యాప్తు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# రక్తదానం మీద అవగాహనా కార్యక్రమం

**రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసిన రక్తదాతలకి సత్కారం కోదాడ ముస్లిం జేఏసీ..**

సూర్యాపేట జిల్లా కోదాడ, జూన్ 14(మన ప్రజావాణి పత్రిక)



ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్బంగా రక్తదానం మీద అవగాహనా కార్యక్రమం నిర్వహించా రు ఈ సందర్బంగా మండల విద్యాధికారి ఎండీ సలీం షరీఫ్ మాట్లాడుతూ రక్తం దొరకక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని,రక్త దానం చేయడం వలన ఎటువంటి అనారోగ్యం కలగదని రక్తం ఇవ్వడం వలన కొత్త రక్తం 7 వారాలలో తిరిగి ఏర్పడుతుంది కావున ఆరోగ్యవంతులు అందరూ రక్త దాతలుగా మారాలని రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేసి ప్రాణాలు కాపాడిన వారి సేవలను కొనియాడారు.రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేసిన గుండెపంగు రమేష్,ఎంవీస్ బ్లడ్ డోనర్స్ గ్రూప్ మాతంగి సురేష్ ,ఏ 1 బ్లడ్ డోనర్స్ గ్రూప్ నజీర్,హర్షిత బ్లడ్ డోనర్స్ గ్రూప్ సురేష్ ,ప్రతిభా బ్లూమ్స్ స్కూల్ గ్రూప్ ఎండీ షేర్ అలీ,దొరకుంట ముస్లిం బ్లడ్ డోనర్స్ గ్రూప్ షఫీ ,కోదాడ ముస్లిం జేఏసీ బ్లడ్ డోనర్స్ గ్రూప్ గులాం సుభాని ,స్వర్ణ భారతి ట్రస్ట్ వారిని మరియు రక్త దాతలను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బీసీ ,మైనారిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పంది తిరపయ్య, కాంగ్రెస్ నాయకులు గంధం పాండు ఓరుగంటి కిట్టు, కోదాడ నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు యేషయ్య, షేక్ రహీం, కాంగ్రెస్ నాయకులు జహీర్, మైనార్టీ నాయకులు గులాం ఎస్దాని, డాక్టర్ ఇక్బాల్, జమాత్ ఎ ఉలేమా హింద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్ రషాది , స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నీలా సత్యనారాయణ జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు ఖాజామియా ,ముస్తాక్, కోదాడ దయాగ్నస్టిక్ జానీ మియా , కాంగ్రెస్ నాయకులు బాబా, బడుగుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ లో విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



తల్లితండ్రులను కోల్పోయి ఆనాధలుగా మారిన పిల్లలు.

ముస్తాబాద్//మన ప్రజావాణి

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందడం తో పిల్లలు అనాధలుగా మారిన సంఘటన ముస్తాబాద్ లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మండలలోని తెర్లుమద్ది గ్రామానికి చెందిన బైతి రాజయ్య(48) తన భార్య 10 సంవత్సరాల క్రితం చనిపోయింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఒక కొడుకు సంతానం కలరు. రాజయ్య ఇంటిని నీటి తో శుభ్రపరచుగా ఇంటిలోకి వచ్చే సర్వీస్ వైరు వరండాలో పడగా ప్రక్కకు జరిపే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లిదండ్రులను కోల్పోవడంతో పిల్లలు ఆనాధలుగా మారారు. ఈ మృతితో గ్రామంలో విషాదఛాయలు ఆలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ఆదివారం 15
జూన్ 2025

మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక

LOCAL NEWS


## చిన్న మండవ సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడిగా లక్ష్మీనారాయణ

చింతకాని మన ప్రజావాణి జూన్ 14:




చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో మాజీ సర్పంచ్ పర్చ రామచంద్రరావు అధ్యక్షతన సిపిఐ సమావేశం నిర్వహించారు.. సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖర్జునరావు లు హాజరై గ్రామ కమిటీ ఎన్నిక చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమావేశం లచ్చగూడెం గ్రామంలో 16వ తారీఖున నిర్వహించడం జరుగుతుందని , సమావేశానికి ప్రతి ఒక్క సిపిఐ కార్యకర్త హాజరై సమావేశాన్ని ద్విగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రానున్న పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని కోరారు , సిపిఐ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో సిపిఐ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా తుపాకుల లక్ష్మీనారాయణ ఏనుకోవడం జరిగిందన్ఈనారు .ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ తుపాకుల సైదులు , గ్రామ ఉపాధ్యక్షులు గుండ్ల నాగరాజు , రాచకొండ అంజయ్య ,సహాయక కార్యదర్శి గుండ్ల బేబీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి ఎడిటం రహమాన్ పై పెట్టిన కేసు ఎత్తివేయాలి..



జగిత్యాల జిల్లాలో జర్నలిస్టుల నిరసన..
జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే
జగిత్యాల,జూన్ 14 (ప్రజా వాణి):

ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా తాహసిల్ చౌరస్తా వద్ద శనివారం రోజున జిల్లాప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రెస్ క్లబ్ నుండి తాహసిల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి చీటి శ్రీనివాసరావు మురపల్లి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూజోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనతో ఏటువంటి సంబంధంలేని జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేసిన పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలు ప్రచురిస్తే ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు ఫిర్యాదు ఇచ్చి, అక్రమంగా ఎడిటర్ పై కేసులు పెట్టారన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కటం ఏమిటని మీడియా సభ్యులు మండిపడ్డారు. తక్షణమే జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి లతోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు.

## హత్య చేసిన నిందితులను పట్టుకోవాలి.

-రహదారి పై ఆందోళన చేపట్టిన మృతిని బంధువులు.
-24 గంటల్లో పట్టుకుంటామని పోలీసుల హామీ.
-ఆందోళన విరమించిన మృతి ని బంధువులు.
గంభీరావుపేట //మన ప్రజావాణి



హత్య కు గురైన మృతి ని కుటుంబానికి న్యాయం చేయాలని, హత్య చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మృతుని బంధువులు రహదారిపై బైటయించి ఆందోళన చేపట్టారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన మెండే సతీష్ ను గ్రామ శివారు లోని కాల్వ దుంకుడు రాళ్ల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు మెండే సతీష్ ను శుక్రవారం రోజు రాత్రి బీరు సీసాలతో కొట్టి దారుణంగా హత్య చేశారు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు నిందితులను అరెస్టు చేసే వరకు, మృతుని కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు అంత్రక్రియలు నిర్వహించేది లేదు అంటూ డిమాండ్ చేశారు. సిద్దిపేట, కామారెడ్డి రహదారిపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. సంఘటన స్థలానికి చేరుకున్న సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి నిందితులను 24 గంటల్లో అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.ఇక్కడ ఎల్లారెడ్డిపేట రూరల్ సీఐ శ్రీనివాస్ గౌడ్,సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి,మండలాల ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## రాజ్ భవన్ లో ఘనంగా ప్రపంచ రక్త దాన దినోత్సవం....

హాజరైన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేయాలి.
వివేర హోటల్ అధినేత సద్ది వెంకటరెడ్డిని జ్ఞాపికతో సత్కరించిన గవర్నర్.

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 14 / మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి



ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా శనివారం రోజు రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సమక్షంలో రక్తదాన దినోత్సవం వేడుకలు బ్రహ్మాండంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ మాట్లాడుతూ రక్తదాన ఆవశ్య కతను గురించి తెలియచేస్తూ రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంక్ గురించి , అలాగే తలసేమియా వ్యాధి గ్రస్తులకు వారు అందిస్తున్న సేవల గురించి కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఒక బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని అందుకు వారి సహకారం ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసే వారిని ప్రోత్సహిస్తున్న అలాగే శిబిరాలను ఏర్పాటు చేస్తున్న సద్ది వెంకటరెడ్డి ప్రతి సంవత్సరం వారి కుటుంబ సభ్యుల తోపాటు వివేరా హోటల్ మేనేజర్ , స్టాఫ్ , కార్మికులతో క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్న వివేర హోటల్ అధినేత సద్ది వెంకటరెడ్డిని జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ దానం కిషోర్ ఐఎఎస్ , ప్రధాన కార్యదర్శి శ్రీరాములు , భవాని శంకర్ , ఓ.ఎస్ రెడ్డి , నాగర్ కర్నూల్ శాసనసభ్యులు రాజేష్ రెడ్డి , రెడ్ క్రాస్ యాదాద్రి జిల్లా చైర్మన్ లక్ష్మీ నరసింహ రెడ్డి , ఎంసీ మెంబర్ మహేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ డి. బాలాజీ అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెటుపల్లిలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం






కోరుట్ల జూన్ 14 (ప్రజా వాణి)

జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెటుపల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల చుట్టుపక్కల గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు.

కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా మారడం సంతోషదాయకమని ఆయన అభివర్ణించారు.

కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు.

ఒకప్పుడు రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ఆయన ప్రశంసించారు.

ముందు భవిష్యత్తులో మరెంతో మందికి రక్తాన్ని అందించి, ప్రాణాలను కాపాడి ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టి ఇంకా మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ, మరికొంతమంది రక్తదాతలను తయారు చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రవీందర్, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాంబుల మోతతో దద్దరిల్లుతున్న పమ్మి..?

పమ్మి చిరుమర్రి ప్రధాన రోడ్డుపై
బాంబుల మోతతో జనం బెంబేలు..?
పదేళ్ల నుండి ఇదే విధంగా
చేస్తున్నామంటున్న ఓ వ్యక్తి..?
మల్లన్న పాలెం
దేవాలయం సమీపంలో దుస్థితి..?
మరోచోట ప్రభుత్వ అసైన్మెంట్
గుట్ట గుల్ల..? నామరూపాలు
లేకుండా పోయిన కాలువ...?
రెవెన్యూ సదస్సు కు
అధికారులు చూస్తూ వెళ్లారా...?

మన ప్రజావాణి ప్రత్యేక కథనం..1

ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి









ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలోని పమ్మి రెవెన్యూలో అక్రమార్కుల ఆగడాలకు సరిహద్దులు లేకుండా వ్యవహరిస్తున్నట్లు సంబంధిత రెవెన్యూ మైనింగ్ శాఖల అధికారులు పట్టించుకోకపోవడంతో గత కొద్ది రోజులుగా అక్రమాలపర్వం కొనసాగుతుందని తెలుస్తోంది. సాక్షాత్తు పమ్మి చిరుమర్రి ప్రధాన రహదారిపై ఓ రైతు బహిరంగంగా గత కొన్ని రోజులుగా అక్రమ బ్లాస్టింగ్లకు పాల్పడుతూ వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. ముదిగొండ మండల పరిధిలోని నేలకొండపల్లి శివారులో పమ్మి రెవెన్యూలో ఓ అసైన్మెంట్ గుట్టను కొందరు పరపతి పలుకుబడి కలిగిన వ్యక్తులు దర్జాగా భూమి అభివృద్ధి పనులు చేస్తూ సుమారు కిలోమీటర్ కు పైగా ఉన్న గుట్టను గుల్ల చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో ఎకరం సుమారు 30 లక్షల నుండి 50 లక్షల ధర పలుకుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రాజకీయ అండదండలు పరపతి పలుకుబడి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం మైనింగ్ అధికారుల ఉదాసీనత మూలంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని ప్రధానంగా ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా తో పాటు బహిరంగంగా పెద్దపెద్ద పేలుళ్లకు పాల్పడుతూ ప్రజలను భయకంపితులు చేస్తున్నట్లు ప్రయాణికులు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎంత పట్టా భూమైతే మాత్రం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా పేలుళ్లకు అక్రమ దందాలకు పాల్పడుతున్న సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదని తెలుస్తోంది. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇతర అధికారులు ఇటీవల ప మ్మి గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు అధికారులు కూడా చూసినట్లు ఓ రైతు వ్యాఖ్యానించడం అధికారుల పనితీరును తెలియజేస్తుందని పలువురు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. మండల పరిధిలోని మల్లన్న పాలెం ఓ దేవాలయం గుట్టను కూడా గుర్తు చ ప్పుడు కాకుండా మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు కొందరు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి ముదిగొండ మండలం లో జరుగుతున్న అక్రమ బ్లాస్టింగ్లను మట్టి దందాను అడ్డు కోవాలని పలువురు మండల ప్రజలు స్థానికులు కోరుతున్నారు.

మన ప్రజావాణి
సమగ్ర తెలుగు దిన పత్రిక
LOCAL NEWS
ఆదివారం 15 జూన్ 2025

# ఎట్టకేలకు మత్స్యశాఖ ఏడి ఆదేశాలతో సర్వసభ్య సమావేశం...?





వారసులందరికీ న్యాయం చేస్తాం..!

**వారసత్వ సభ్యత్వాల కల్పనకు తీర్మానం చేయనున్న మత్స్య పారిశ్రామిక సంఘం...?**

**పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశానికి నిర్ణయం...!**

**-తీర్మానంతోనైనా మత్స్యకారులకు న్యాయం జరిగేనా..?**

**-అర్హులకు సభ్యత్వాలు ఇచ్చేందుకు జిల్లా అధికారుల నిర్ణయం..?**

**మన ప్రజావాణి కథనాలకు మత్స్యకారుల హర్షం...!**

**మన ప్రజావాణి ప్రత్యేక కథనం..15**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి మత్స్య పారిశ్రామిక సంఘంలో జరిగిన పలు పరిణామాలు అర్హత కలిగిన మత్స్యకారులకు గత కొన్ని సంవత్సరాలుగా మత్స్యకార సంఘంలో సభ్యత్వం అందని ద్రాక్షగా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా పందిళ్ళపల్లి మచ్చ పారిశ్రామిక సంఘానికి చెందిన వారసత్వ సభ్యులు గత కొంతకాలంగా అధికారులకు వినతి పత్రాలు ఫిర్యాదులతో సంవత్సరాలు గడిచిపోయాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మత్స్యకారుల సమస్యలపై సమగ్రంగా విశ్లేషణ చేస్తూ మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి తూ టిపల్లి వీరభద్రం పలు సంచలన వరుస కథనాలను గత రెండు నెలలుగా అందిస్తున్న సంగతి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు అధికార యంత్రాంగానికి ప్రభుత్వానికి తెలిసిందే. ఈ వ్యవహారంలో మన ప్రజావాణి మత్స్యకారుల పాలిట ఆశా కిరణంగా ఉద్భవించి ప్రధాన సమస్యలపై జిల్లా రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్ల డంతో ఈ వ్యవహారంపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించడం మత్స్యకారులు రెండు దశల్లో ఎమ్మెల్సీకి వినతి పత్రాలు అందించడం ముచ్చటగా మూడుసార్లు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాలు సమర్పించడం రాష్ట్రస్థాయి జాయింట్ డైరెక్టర్ ను సైతం కలిసి తమ సమస్యలపై గళం విప్పారు. ఈ నేపథ్యంలో మన ప్రజావాణి తెలుగు దినపత్రిక 14 వరుస కథనాలను అందిస్తూ బాధిత ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మత్స్యకారులకు బాసటగా నిలిచింది. ఈ నేపథ్యంలో గతంలో నిర్వహించిన అర్హతల పరీక్షల వీడియోలు ఫోటోలు అస్పష్టంగా ఉండటం తో జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు శివప్రసాద్ మత్స్యకారులతో పలుదపాలుగా చర్చలు జరిపి మత్స్యకారుల విజ్ఞప్తి మేరకు 34 మందితో పాటు గత పది సంవత్సరాల క్రితం నుండి ఈ ఏడాది వరకు చనిపోయిన మత్స్యకార కుటుంబాలకు చెందిన వారసులకు పందిళ్ళపల్లి మత్స్య పారిశ్రామిక సంఘంలో సభ్యత్వం ఇచ్చేందుకు నిర్ణయించి ఆ మేరకు చర్యలు తీసుకొని పాలకవర్గాన్ని తీర్మానం కొరకు ఆదేశించినట్లు ఆ మేరకు ఆదివారం ఉదయం స్థానిక పందిళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మత్స్యకారుల సర్వసభ్య సమావేశానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఈ సమావేశంలో అర్హులైన వారసులను నమోదు చేసి తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదంతో జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులకు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో వారసత్వ సభ్యత్వాలకు అర్హత కలిగిన మత్స్యకారుల వారసులు మత్స్య శాఖ జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.త్స్య పారిశ్రామిక సంఘంలో సభ్యత్వం ఇచ్చేందుకు నిర్ణయించి ఆ మేరకు చర్యలు తీసుకొని పాలకవర్గాన్ని తీర్మానం కొరకు ఆదేశించినట్లు ఆ మేరకు ఆదివారం ఉదయం స్థానిక పందిళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మత్స్యకారుల సర్వసభ్య సమావేశానికి రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఈ సమావేశంలో అర్హులైన వారసులను నమోదు చేసి తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదంతో జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులకు అందించేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో వారసత్వ సభ్యత్వాలకు అర్హత కలిగిన మత్స్యకారుల వారసులు మత్స్య శాఖ జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నారాయణ ప్రైవేటు విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి



**విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి**

**విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి**

**బిబిఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శిలు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్**

**నల్గొండ జిల్లా ప్రతినిధి, జూన్ 14 (మన ప్రజావాణి):**

ఎలాంటి అనుమతులు లేకుండా నారాయణ ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాన్ని చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్ తీగుళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున చౌటుప్పల్ మండలంలోని నారాయణ ప్రవేట్ విద్యాసంస్థల్లో ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్లో బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్నారని, సెలవు రోజుల్లో స్కూలు నడుపుతున్నారని తెలుసుకొని స్కూల్లో ముందు ధర్నా చేయగా పోలీస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి ప్రకాష్, తీగుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఎలాంటి అనుమతులు లేకుండా పర్మిషన్ లేకుండా అడ్మిషన్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేసి వేలాది రూపాలు వసూలు చేస్తున్నారని, అనుమతులు లేకుండా నారాయణ స్కూల్లో నడుపుతున్నారని, విద్యా వ్యాపారాన్ని కొనసాగుతున్నారని, సెలవు రోజుల్లో పాఠశాలను నడుపుతున్నారని, విద్య అనేది సరుకుగా మారిందని విద్యను విద్య లాగే కాకుండా సరుకుగా మార్చుకొని వేలాదిరూపాలు వసూలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేసి దోచుకుంటున్నారని ఇలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ అనుమతి లేకుండా ప్రవేటు పాఠశాల నడుస్తున్న గాని విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు తక్షణమే అధికారులు అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలని,విద్యా హక్కు చట్టాన్ని ప్రకటిబందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ మండల నాయకులు నూనె రాము , బక్క నందు , రాకేష్, బన్నీ, జయంత్ ,సిద్దు ,ప్రశాంత్,శివ ,కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# 'వికసిత్ భారత్' సంకల్పంతో బీజేపీ ప్రజాసేవలో ముందంజ

**బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు**

**ఖమ్మం బ్యూరో మన ప్రజావాణి**





దేశ అభివృద్ధిలో బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలు, 'వికసిత్ భారత్' లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశం వేగంగా ముందుకు సాగుతోందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తెలిపారు. శనివారం నాడు నెలకొండపల్లి మండలంలో నిర్వహించిన వికసిత్ భారత్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం కేంద్రం తీసుకున్న నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయని, సేవే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోందని వివరించారు. దేశానికి మరింత శక్తి చేకూర్చే విధంగా 'వికసిత్ భారత్' కోసం కేంద్రం తీసుకుంటున్న చర్యలు ప్రతిఫలిస్తున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భారత్ ఘనతలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని, ఒకే రాకెట్ ద్వారా 104 ఉపగ్రహాలు ప్రయోగించి ప్రపంచ రికార్డు సాధించిన ఘనత ఇస్రోకి దక్కిందన్నారు. అలాగే దేశంలో మొట్టమొదటి ప్రైవేట్ రాకెట్ అయిన విక్రం ఎస్ ప్రయోగం దేశ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిందని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా ద్వారా లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా నిధులు జమయ్యేలా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 744 లక్షల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారులకు చేరినట్టు పేర్కొన్నారు. దీనివల్ల మధ్యవర్తిత్వం తొలగిపోయి, దాదాపు 23 లక్షల కోట్ల రూపాయల నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకున్నామని వివరించారు.

అలాగే, దేశం మొత్తం 5జీ నెట్‌వర్క్‌తో కనెక్ట్ అయిందని, 99.6% జిల్లాల్లో 5జీ సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇది భారత్‌ను టెక్నాలజీలో శక్తిగా నిలిపే మరో ఘట్టమని పేర్కొన్నారు. అయోధ్య రామమందిరం నిర్మాణం దేశ హిందూ సంస్కృతికి పునరుజ్జీవనం తెచ్చిందని, కాశీ విశ్వనాథ్ కారిడార్, మహాకాళ్ లోక్ ప్రాజెక్టులతో భక్తి, సాంస్కృతిక ఆధ్యాత్మికతకు కొత్త దిశలు తెరవబడ్డాయని అన్నారు.

ఈశాన్య రాష్ట్రాల్లో తిరుగుబాట్లకు ముగింపు పలికే విధంగా శాంతి పరిరక్షణ చర్యలు తీసుకున్నామని, ఆఫ్స్పా చట్టాన్ని 75% ప్రాంతాల్లో ఉపసంహరించామని, ప్రాంతీయ స్థాయిలో శాంతిని నెలకొల్పామని అన్నారు. గిరిజనులకు మద్దతుగా మిషన్ ఆర్గానిక్ వాల్యూచెయిన్ ద్వారా లక్షల మంది ఆదివాసీ రైతులకు శిక్షణ, మార్కెట్ మద్దతు కల్పించామని వివరించారు.

ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా 31 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించామని, 4 కోట్ల పేదలకు ఇళ్లను కట్టిచ్చామని, 15 కోట్ల గ్రామీణ కుటుంబాలకు నల్లా కనెక్షన్లు ఇచ్చామని, ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5 లక్షల ఆరోగ్య భీమా కల్పించామని వివరించారు. ఇది పేదలకు ఆరోగ్య భద్రతను కల్పించేందుకు కేంద్రం తీసుకున్న సాహసిక నిర్ణయమన్నారు.రైతులకు కేంద్రం అండగా నిలుస్తోందని, పంటల కనీస మద్దతు ధరలను పెంచుతూ పెద్ద ఎత్తున కొనుగోళ్లు చేపట్టామని, పసుపు, పప్పుదినుసుల కొనుగోళ్లలో గత పాలనలతో పోలిస్తే చాలా ఎక్కువగా చెల్లించినట్టు వివరించారు. వ్యవసాయ బీమా పథకం ద్వారా లక్షలాది రైతులకు నష్టపరిహారం అందించామని అన్నారు.

మహిళా శక్తిని ప్రోత్సహించేందుకు నారీ వందన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిందని, మహిళల రాజకీయ హక్కులను చాటేలా 33% రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. అలాగే మాతృత్వ సెలవులను 26 వారాలకు పెంచినమాటను గుర్తు చేస్తూ, మహిళలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కేంద్రం చట్టపరంగా గౌరవం అందిస్తోందని స్పష్టంచేశారు.

బీజేపీ పాలనలో పారదర్శకత, ప్రజల ఆర్థిక స్థిరత్వం, దేశ భద్రత, వృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని నున్నా రవికుమార్ స్పష్టం చేశారు. దేశ యువతకు స్వయం ఉపాధిని అందించేందుకు స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. అనంతరం మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి కూడలిలో 11 మొక్కలు నాటడం జరిగింది కార్యక్రమానికి బీజేపీ నేతలు నల్లగట్టు ప్రవీణ్,గడ్డం వెంకటేశ్వర్లు,రజిని రెడ్డి, మందడపు సుబ్బారావు మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి, మేకల నాగేందర్ రవిరాథోడ్ ,మహేందర్,వీరన్న, తిరుమలాయపాలెం మండల కన్వీనర్ ఇందురి మహేష్, నలగట్టు ఉపేందర్, లక్ష్మారెడ్డి, మన్నె కృష్ణారావు, కోటి హనుమంతరావు, భువనసి దుర్గారావు, బాజా రామకృష్ణ, మల్లెబోయిన గోవిందరావు, జిల్లా చక్రపాణి, మణి, కందరబోయిన వెంకటరమణ, సూర్యపెల్లి జ్ఞాన రత్నం, కళ్యాణం నాగేశ్వరరావు, కూరపాటి రామాచారి, ఉడుం కాశయ్య, తంగిళ్ళ సతీష్ , కందరబోయిన గోపి, కొండ హర్ష, మూడు రమేష్, గెల్లా నాగసాయి, వెలిగేటి గిరి తదితరులు పాల్గొన్నారు.

# గురజాల గోపి ఆధ్వర్యంలో త్వరలో ఫైర్ బ్రాండ్ రేణుక చౌదరి పర్యటన





**జూన్ 14న్యూస్/మణుగూరు(జిల్లా ప్రతినిధి లెనిన్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలపరిచేందుకు మరియు కార్యకర్తల్లో చైతన్యం నింపే దిశగా అడుగులు వేస్తూ మాజీ కేంద్ర మంత్రి రాజ్యసభ సభ్యురాలు ఫైర్ బ్రాండ్ రేణుకా చౌదరి సారధ్యంలో మణుగూరు కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి క్యాంప్ కార్యాలయం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రజా సేవకుడు గురజాల గోపి అధ్యక్షతన అతి త్వరలో పినపాక నియోజకవర్గంలో పార్టీ నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలు సీనియర్ నాయకులు మహిళా నాయకులు పార్టీ కార్యకర్తల సమక్షంలో భారీ బహిరంగ ర్యాలీ పర్యటన ఉంటుందని అన్నారు.కావున మణుగూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు.